27.02.2020

అమరావతి

# ఇరిగేషన్ ప్రాజెక్ట్ లపై సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్ష

- సమీక్షకు హాజరైన మంత్రి శ్రీ అనిల్‌కుమార్ యాదవ్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు
- రాయలసీమ కరువు నివారణకు చేపట్టిన, చేపట్టాల్సిన ప్రాజెక్ట్ ల వివరాలు సీఎం దృష్టికి తీసుకొచ్చిన ఇరిగేషన్ అధికారులు
- ఏ ప్రాజెక్ట్‌కు ఎంత ఖర్చవుతుందని సీఎం ఆరా
- పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగిన సీఎం
- ప్రాధాన్యత క్రమంలో ముందుగా చేపట్టాల్సిన ప్రాజెక్ట్‌లపై అధికారులకు సీఎం దిశానిర్దేశం
- ఏ ప్రాజెక్ట్ కు ఎంత మేరకు నిర్మాణ వ్యయం అవుతుందో సీఎంకు వివరించిన అధికారులు
- బనకచర్ల, వెలిగొండ, జిఎన్ఎస్ఎస్, నెల్లూరు బ్యారేజి, సంగం బ్యారేజి, అవుకు టన్నెల్, గండికోట టన్నెల్, పెన్నా, వంశధార పనులు యుద్దప్రాతిపదికన పూర్తిచేయాలి
- పనులు త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలుండాలి
- యుద్దప్రాతిపదికన ప్రాజెక్ట్ లు పూర్తిచేయాలి
- రాయలసీమ కరువు నివారణకు అవసరమైన ప్రాజెక్ట్ లకు సంబంధించి వెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి పనులు ప్రారంభించండి
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ వివరాలు, పురోగతిపై సీఎం ఆరా, వెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి పనులు పూర్తిచేయాలన్న సీఎం
- గోదావరి – కృష్ణా – బనకచర్ల అనుసంధానంపై ప్రణాళికల వివరాలు సీఎంకు వివరించిన అధికారులు, వీలైనంత తక్కువ ఖర్చులో ఎక్కువ లబ్ది జరిగేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం